# ఊబిలకౌట మంటం

'ఓలప్పల్లరసా! ఓపాలిటొచ్చి గంపలు న్నొంకాయలీ తట్లోడసీసి సద్దుకుందాము' అంటూ పక్కనున్నప్పల్నరసని, అల్లిపురం కూర్ల మార్కెట్టులో మకుటంలేని మహారాణిలాగ వెలుగుతున్న సింహాచలం పిలిచింది.

'అప్పొ పెందలాడొచ్చీసినావేటి ఈయాల సంతకాణ్ణించి' ముందునున్న కుచ్చెళ్ళెత్తుకు బొడ్లో దోపి గంపలో నున్నొంకాయలమ్మకానికి తట్టలో సర్దుతుండగా రిక్షావాడు 'నా డబ్బులిలొాడయ్' అని తొందర చేశాడు.

'ఉండ్రోలయ్య! యిచ్చీలోపు తొందరేటొచ్చిందని' బొడ్లో దోపిన జాలీసంచిలోంచి రెండ్రూపాయల పావలా తీసి వాడికిచ్చి మిగిలిన సొమ్ము మళ్లీ మళ్లీ లెక్క మాసుకుంటోంది సింహాచలం.

ములక్కాళ్ళు, కాకరకాయలు, ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, ఆనపకాయలు, నిమ్మకాయలు యివన్నీ బడ్డీ మీద వదరంగపు పావుల్లా సర్దిపెట్టిందప్పల్లరస. సింహాచలం అప్పల్లరస యిద్దరూ ప్రక్క ప్రక్క కూర్ల వ్యాపారం పెట్టారు. నలభై ఏళ్ళపైబడ్డ సింహాచలం అంటే అందరికీ భయమే. మగాడికి మొగుడా, మొనగాండ్రామస్వామిలా ఒదువుమాసి, గిరాకి చేసి, లాభం ...డించడంలో దిట్టని మార్కెట్టులో అందరూ ఒప్పు...ంటారు. ఒక్కరోజు సింహాచలం సంతకెళ్ళినా, నీసం పూర్లామార్కెట్టుకో క్షణం వెళ్ళినా తనవద్ద వ్యాపార మెళుకువులు అణిగి, మణిగి, నేర్చుకుంటున్నప్పల్లరసకి తప్ప మిగతా అందరికీ సంబరమేనని సింహాచలానికీ తెలుసు. పుచ్చు వంకాయలు, చేదు బీరకాయలు, పురుగు బెండకాయలు బజారు ధరకన్న ఎక్కువ రేటుకే ఒటేల్ నాయరుచేత కొనిపించగల దిట్ట సింహాచలమంటే వయసులోను, అనుభవంలోను. చిన్నదైన అప్పల్నరసకి రాములారంటే, ఆంజనేయుడికున్నంత భక్తి. నాలుగు పదులు దాటి తలనెరుస్తున్నా, సింహాచలంలో నున్న కండబలం గుండెబలం, గుండెను కప్పిన రవిక గుండీల దుర్బలం, సమవయస్కులుకి, కుర్రకారుకి, ముసలాళ్లకి ఒకే విధమైన గిలిగింత. కానీ చీమల్లో రాణీ చీమలా, తేనెటీగల్లో రాణీ ఈగలా అజమాయిషీ చెలాయించగల సిమ్మాచలానికి అప్పలకొండంటె వచ్చినంత భయం, ఒగ్గిలేనంత ప్రేమ.

ఇంతట్లో మార్కెట్టేధిలోంచి నూతిసుట్టూ తిరిగి, గారపళ్ళు, గళ్ళులుంగీ, చేతికి రాగి కడియం, కళ్ళిలాల్చీ, కిళ్ళీనోరు, కిర్రు చెప్పులతో అప్పలకొండ, సిమ్మాచలం డబ్బులెక్కమాడ్డం మాసి ఎదురుతిరిగిన పెద్దపుల్లా ఒచ్చిపడ్డాడు.

''ఒలె సిమ్మా! ఓ వందిలా పడెయ్' అధికారంతో అడిగాడు.

'అవిటవిటికి నాకాడెక్కడవి ఒందలు, వేలు? నువ్వేటిత్తన్నావా?' అని గబుక్కున బొడ్లో సంచీ దోపేసింది సిమ్మాచలం.

'అయన్నీ నాకు తెల్దు యిత్తావా? సంపేమంటావా? సాయంకాలం మందుక్కావాల, అలా యీదులన్న యార్లకాడకెల్లి జల్సా సెయ్యాల' మరేదగియ్యి. నానేటెక్కువ అడగనేదు. ఒటేల్ నాయర్కి నివ్విచ్చిన పుచ్చొంకాయల నాభం యిలొాడయ్. లేకపోత్తోలీత్తాను' హుకుంజారీ చేశాడు అప్పలకొండ.

'నీకేటి పొయ్యేకాలమా' యాభై ఏలు ఒచ్చీసినాయి నీకు నా దగ్గల్నేకేటి నోటుందని 'డబ్బొట్టెకెల్లి తాగి తందనాలాడ్డానికి' నువ్వడడిగినపుడెల్ల డబ్బు నాకెట్టగొత్తాది?'

'నాను మొగోణ్ణే ఒలే! నీ మొగుణ్ణి!! నా యిట్ట మొచ్చిందాందగ్గిటకెల్తాను. ఆయన్నీ నీకెందుకే? రేతిరి నీ దగ్గిటకొచ్చి తొంగుంటున్నానా లేదా'?'

'ఓర్నీ జిమ్మడ, పతీ నా కొడుకూ ఆడిపెల్లందగ్గిట తొంగుంటాడు. అందర్లీ గొప్పేటి! అల్లాయేల భారతం అరికదకెల్తే దాసుగోరు సెప్పినారు. అదేవలో ద్రౌపదట. దాని కైదుగురు మొగుల్లట. నువ్వీయాల మరొక ముండ దగ్గిటకెల్తే, భారతంల్లాయమ్మ చేసినట్టు నువు సూత్తుండగ నానైదుగుర్నీ రేతిరికెత్తేత్తాను.

'నీ యవ్వారం ముదిరిందే! నం...' అంటూ జుట్టు పట్టుకీడ్చేసి మక్కెలిరగదన్ని బొడ్లున్న సంచీ లాగేసి. డబ్బంత గుంజేసేడప్పలకొండ. పక్కనున్నప్పల్నరస దుకాణ మొగ్గేసి దూరంగా పారిపోయింది. ఎండెక్కువగా నుండడంవల్ల బేరాలింకా రాలేదు. సిమ్మాచెలం రోడ్డు మీద వెల్లకిలాపడి దొర్లుతూ బూతుల్తిడుతోందప్పలకొండని. చుట్టూ నున్న మగ దుకాణదారులకి ఎంతో సంబరం.


అప్పల్నరస మొగుడు సిమ్మాద్రి, దారినపోయి టీ కొట్టప్పారావు కలిసి లేవనెత్తి బడ్డీ మీద కూచోబెట్టారు సిమ్మాచలాన్ని. ఎండగాడ్పులింకా తగ్గలేదు. జనసంచారం కూడా లేదు.

అప్పల్నరసకి దుకాణమప్పజెప్పి పక్కీడులున్న యింటికెళ్ళి తలబాధకింత గంధమెక్కించుకొని, టింగురంగాలా బడ్డీ మీద కొచ్చిన సిమ్మాచలం మౌనంగా శూన్యంలోకి మాస్తూంది.

'ఓలప్పొ' అన్న అప్పల్నరస పిలుపుతో యీలోకంలో పడ్డాది. 'లానెరక్కడుగతున్నాను', అప్పల్లరస ప్రారంభించింది. బావిలా గొడ్డును బాదినట్టు బాత్తన్నాడు గందా, నీకేటి పిల్లా, జెల్లా ఆయిగా మరోడితో నెగిసిపోయి మరోకాడ కాపరం పెట్టుకొని ఈడ్నొగ్గికూడదా? యాపారం తెలిసిందానవు. ఎక్కిడికెల్లినా బతగ్గలవు యిన్ని గంజినీలు తాగుతావు. నీకేటి నోటు'

'శా, నోర్ముయ్యప్పల్నరసా' కళ్ళెర్రజేసి భూలోకపు కష్టాల్దొర్నిడి పోడానికి శ్రీ మహావిష్ణువు దగ్గర నారదుడడిగిన ప్రశ్నల్లా ఉన్న అప్పల్నరస మాటలకి చీదరించుకుంది సిమ్మాచలం.

కొంచం తమాయించుకుని అప్పల్నరసే మళ్లీ ప్రారంభించింది. 'ఓలప్పొ యిన్నాలయి నీతో యీ అల్లిపొరం మార్కెట్లు యాపారం సేత్తన్నాను. వొప్పుడైనా యిట్టడిగినానా! ఇదో నువు సల్లగుంటె నాకింతాదరవు' అనేసరికి భక్తుడి ముఖం మాసిన



శివుడిలా చిరుదరహాసంతో సిమ్మాచలం తన కథ చెప్పనారంభించింది. వేదాంత రహస్యాలు, అణువిచ్ఛేదనం, గీతోపదేశంలా తన జీవిత కథను అప్పల్నరసకి తెలియజెయ్యడం తరుణోపాయంగా భావించింది సిమ్మాచలం.

'అయితిటేను. మద్దెనడ్డురామాక. బేరాలేటొస్తే నావీ, నీవీ కూడ సూడు'అన్జెప్పి ముచ్చట ముడి మరోసారి సవరించుకుని ముసిముసి నవ్వులతో' 'అప్పుడు నాకు పదారేలుంటాయప్పల్నరసా, మాది పాలకొండ కాడ టంపటాపిల్లి. సినిమాలకి, ఆటికి పాలకొండెల్లేఓలం మా జట్టు దార్లంతా. అందొల్ల నోకగ్గేనానికి నోటేట్నేది నాకు. తెలుగు చినిమాల్జూత్తే సెడిపోతారంటారు గాని బోల్డెంత నోకం తెలుత్తాదని ఒవలుకి తెల్దు.

'అసల కజ్జెప్ప' ందప్పలరస.

నా కంటె ముందు పుట్టిన పిల్లలు సచ్చి పోడంతో మా అయ్య ఆల్లు యీసారి పిల్లలుడితె సిమ్మాచలమని పేరెట్టికుంతాం. బిడ్డ తల్లీలాలు యిచ్చుకుంతాం అన్సిమ్మాద్రప్పన్నకి మొక్కుకున్నారు. అయినాకే నాను పుట్టాను. మరిద్దరు తమ్ములిద్దసెల్లిలు కూడ పుట్టారు. మా అయ్య టంపటాపిల్లిల పాలేరుగుండీవోడు. ఓనాడు పాము గరిస్చచ్చిపోనాడు. కూలినాలి సేసి మేం బతికే ఓలం.

ఇవన్నీ వింటూ బేరాలు సూత్తూ అప్పల్నరస అర్జునుడిలా భక్తితో వుంది.

'నాను పెద్దమడిసినయినాగ్గాని సిమ్మాద్రప్పదు మొక్కుబడి మాయమ్మగ్గుర్తురానేదు యీోగ శందనియాంత్రొచ్చింది. మా ఊరోళ్ళు, మా తల్లి నలుగరవి పాలకొండమించి సిమ్మాచలమెల్లాము. జనం కోలాలం. సోములారి దరిశనం సేసేసినాక నా కొప్పు యిచ్చీమంది మాయమ్మ. నా నొప్పుకోనేదు. మాటపట్టింపొచ్చినాను, మాయమ్మ దెబ్బలాడీసు కున్నాము. ఆ రేతిరికి కొండమీనుండిపోనాము. మా ఓలంత అరికతలు, అయి యింటుంటే ఆల్లొగ్గేసి పిల్లినాగ కళ్ళేనమంటపు టొరండల తొంగుండిపోనాను'.

'మంచిరేతిరి జేసినా ఒంటి మీదొవులొ సెయ్యేసి నట్టయి తుల్లిపడి నెగిసినాను. సుట్టూతా సిమ్మ సీకటి. ఒవులదనడిగితే నాను అప్పలకొండని. నాదిశాపట్నం. పెండిల కాణ్ణించి నిన్ను సూసి మనువాడాలని మనః సైంది. ఉప్పిడిక్కడ్నువు దొరికినావు. దాసుకోకుం డిశయాలన్ని సెప్పినాడు మంచోడనినెక్క.

'నీకు సెప్పకేమప్పల్నరస అందెగ్గిరికి జరిగి లైట్లొచ్చీవరకు ఆడికి నావ్వొంగలేదు. పాలకుండ్ల నాన్జూసిన సినిమా హీరోలాగున్నాడు. మరోపాలి లైట్లా డిన సూసి ఆడిసేత పెమాణం సేయించుకొని, సంపెంగ తోట్లాడు నానేకమయిపోనాము'.

అప్పల్లరసి కదంత సినిమా జూసినట్టుండి, సిమ్మాచలం గుండె ధైర్యానికి ఆశ్చర్యం వేసింది

''రేతిరల్ల నిద్దర్నేక పెందిలపట్నం ఒచ్చిసి నన్ను నాడ్జిల దించేసినాడు'' ఈ కథిలా చెప్తుంటె ఒటేల్నాయరొచ్చి 'పుచ్చొంకాయలుందా? ఏణ్ని ఉంది? కూరకి కావాల. పురుగు బెండ కాయ కావాల. అది ఎణ్ణీ ఉంది? సాంబారు ముక్కలు సెయ్యాల' అని వేకరువుపెట్టి వందరూపాయల నోట్టిచ్చాడు.

'ఓలప్పల్లరసా నాయరుగోరొచ్చినారు. బడ్డీ కిందున్న పుచ్చొంకాయల గోనె, గంపలున్న పురుగు బెండకాయలిచ్చెయ్యే. అన్జెప్పి నాయరువంక తిరిగి 'నీ కోసం సంతకెల్లి ఎంచుకొచ్చివాల్నిన్న. నెక్క రేపు సూసుకుందాము. ఉప్పుడిఒట్టికెల్లు'. ఆర్డరు వేసింది సిమ్మాచలం. మాటాడకుండ లుంగీలు ఎగెట్టుకొని నాయరెళిపోయాడు.

'నీ మాటకడ్డొచ్చిసినానుకోమాకప్పా! బావేటి సేసీ ఓడప్పుడు?' కుతూహలంగా వేదాంత రహస్యా లడుగుతున్న శిష్యుడిలా పోజు పెట్టిందప్పల్నరస.

'ఈయేలేటి దాచకుంటన్నీ సెప్పేత్తాను' జాగరతగిను. సత్యనారాయణ వ్రతకథలో అధ్యాయం మారినపుడు పురోహితుడు గళం సవరించుకున్నట్టు సవరించుకుని మళ్ళీ ప్రారంభించింది సిమ్మాచలం.

'సాయంత్రమయీ వొపునే కొబ్బరి తోట్లొక సిన్న గుడిస్టీసుకుని నన్నందలుండమన్జెప్పి, ఒలె సిమ్మా నానీయేలెనిమిది గంట్లకొత్తాను. యీచుట్టుపక్కలంతా నంజలయాపారం సేత్తారు. ఈ ఊర్లిల్లు దొరకటం కట్టం. అందకిందల్లిన్ను దించిసినాను తలుపేసుకుందు.



యీ సాప, యీ కుండ, ముంత, సితుకులుంచు. వాన్నాక్షీల సీపరుగుండోన్ని. ఉప్పుడ కాలుబోయిగా పన్జేత్తన్నాను. వాలుగ్గింజలొట్టుకొత్తాన్నేవొచ్చినప్పుడు. రేపట్నుంచుడకెయ్యి. ఈ యాల కింత ఒటేల్లుంచి తెత్తావంటూ ఎలిపోనాడు మీ బావ. నీకు పేకేమప్పల్లరసా నాకు సచ్చినంత సిగ్గేసింది. మా యమ్మాలకి సెప్పకుంటొచ్చిసినాను యీ కొత్తమడిసితోటి. ఉన్నిదా యిసాపట్టం. కొబ్బరితోట గురుండి ముంగలే సెప్పేసివోడు మీ బావ. ఏటీ దవిర్యం వేదు ఆడొచ్చిదాక'

పది రోజుల్లీ యల్లిపారంలో గుడిస్దేసుకున్నాం పదే(మాపాయలద్దెకి. మీ బావ వాడ్జీ ఒగ్గేసి కటపీసు ముక్కల యాపారం పెట్నాడు. వానిక్కడోసిన్న బడ్డీ తీసుగొని కూర్లేపారం పెట్టాను. సాపమీద పడుకునీ ఓలమ్మ ముంగలే నీకు సెప్పినానుగందా!' మీ బావ కదిట్టంనేదు. ఒలే సిమ్మా! 'డబలకాటమంచ'మనో మంచముంటుంది. నీకు దాన్సంగత్తెల్దులే. నువు సూసి గూడుండవులే. దాని మీద మనిద్దరం తొంగోవాల ఆయాల విజంగ మనమనబగించినట్టవుద్ది. దానికోసం సీటీలప్పారావు కాడ సీటి కడతన్నాను. ఒరె కొండా నీ కొచ్చేటట్టు సేత్తాను మరో యాబయి రూపాయలవు ద్దన్నాడు. మనిసి పట్టుదల గలోడేమో, మరసట్నాడు గుడిశవోకి మంచం దెచ్చి పిట్ చేసేసినాడు. ఓలప్పలరస నీకు సెప్పకేంగాని బారేబరతలన్నీ తరువాత 'డబలకాట మంచం' మీమ్మత్తొంగోవాల! అది నేకపోతే మరిజల మెందుకు. కాటుపీసు దుకాణంతోపాటు దొంగసారా యాపారంకుడా సేసీఓడు. దాంత వెలక్కన్ల నిలబడి కొన్నిలేరయినాడు. 'అదటుంచు' యింటన్నావా? హెచ్చరించి వచ్మి సినీమా ఎనక రెండు గుడిశల్నద్దెకు తీసుకొని కాకినాడ్నుంచొచ్చిన్నలుగురు బొట్టెల్లందర్దించి లేవీ దార్ల కాల్లప్పజెప్పి డబ్బు బాగా సంపాదించీసినాడు. దాంత పోలీసోలంతీదు సెప్పినట్టెనీఓలు. పెద్ద పెద్దో లంత మీ బావకి సేయితులయి పోనారు.

'బేరాలు సూసుకొంటుండోలప్పల్లరస' మరోసారి హెచ్చరించింది సిమ్మాచలం.

ఇయ్యాలకి మనిద్దరి బేరాలు సూసుకో. నాన్జెప్పిన కదిను. మళ్లీ సెప్పి కథ (పారంభించింది.

డబ్బు బాగ సంపాదించీయల్లిపారం లిల్లుకొన్నాము. ఈయాల్టికీ ఆ డబలకాటమీత్తొంగుంతాం. గేసటవ్వ, పెషరకుక్కర, సోపాసెట్ట, కురిసీలు, టేలుసామాను ఒకటేటన్నీకొన్నాడు......

'అట్ట! సిమ్మాచలమా!! నీ మాటకడ్డొచ్చిసినానను కోకు యిన్నాలు కాపరం సేసినావుగందా! పిల్లా జెల్లా వేరు. ఆ సిమ్మా(దప్పన్న కొండమీదికెల్లి కప్ప తంబం కౌగలించుకోనేకపోయినావా? ఈ యల్లిపారం మై(నోడ్ల యిందరోటి మంతరగాలున్నారు. ఒవుడిసేతేని నచ్చరే క్కట్టించుకోనేకపోనావా?' సందేహంతో కూడిన సలహా యిచ్చిందప్పల్లరస.

'ఆ మాట నానూ అన్నాను మీబావతోటి. దానికాడి క్కోప్మొచ్చి మొగుడు తుంటోపాలికాకపోతింకోపాలి బిడ్లుపుడతారుగాని తంబాలు కౌగలించుకుంటె పుడ తారేటిసిమ్మా? కావాలంటే యింకోడి తోటుంటా నన్నా నాకబ్బెంతరం నేదుగాని యిసుమంటి మాట్లిం కెప్పడన్నావంటె తన్నితగిలెత్తనన్నాడు.

'ఆడితింకేటన్న సంపెత్తాడంది' సిమ్మాచలం గుండెకి రెండుచేతులాన్చి.

'అయితదలగుంచు. ఇంతనోగ బేకట్టు కంపెవో టెట్నాడు. డబ్బింతంతకాదు. నీకు సెపితబద్దమప్పల్లి రసా! నాకు రెండేస్జతలగాజుల్సేయించివాడు. కమ్మలు, ఒడ్డాణం, నాను, ఎత్తు గొలుసులు, తమ్మిట్ను నాగరం, కాలకి పట్టీలు, కడేలు, గొలుసులు, ఆడికి, నాకు రెండుసేతులకుంగరాలు, జరీబట్టలు కొన్నాడు. యింట్ల నచ్చి తాండవ మాడిందనుకో.

ఓ రేతిరి మీ బావను డబలకాట మంచంమీత్తొంగు న్నపుడన్నానుగందా 'మావా అన్నీ సంపాదించివావుకావి మనకున్న నోట్నేకర్దమయిందా? అనడిగాను.'

'ఏటది?'

'ఒవులుకోసం మింత సంపాదించినావు?'

'నాసిమ్మాచలం కోసం'

'మన్తనువు లొలిపోయింతరోతెవుడి కెల్తాదింతా?'

'నీకెందుకా ఆలోశన' దగ్గిరగా తీసుకుంటూ అన్నాడు.

'మనకడుపునొక్కాయ కాయాల, ఆడనబగించాల కాదంటావా?'

'అవునెసిమ్మా! పెద్దాసుప(తిల పెదడా(టుగోరికి సూపించి అదేటో రేపే తేల్చేత్తాను. ఎంత కరుసయిన్నరె మనకి బిడ్డలు కావాల. ఆడితో మాటంటేమాటే. మరష ట్నాట్నొండొకోరం రోజులు ఆ పరీచ్చలనీపరీక్షలనీ ఆడి మీన్నామీద్జేసి పెదడా(టోవాడు పిలిసి ఓరప్పలకొండ యీ పరీచ్చలేవిందేటంటె మీ యిద్దరికీ జలమల బిడ్డలు పు(టన్జెప్పేసివాడు. మొగతేలేసుకొనిచ్చి మీ బావి యిసయం నాకు సెప్పేసివాడు. దాంతొక నె(లోజులు వరకు నాను మడిసిని కానేకపోనాను. మళ్లీ డబలకాట మంచంమ్మీత్తొంగున్నపుడు అడిగినాను. మావా! యీ మంచం కొన్నితరోతన్నీ ఒచ్చిసినాయి. కాని బిడ్డలేని జలమేమి జలమ. ఆ కోరిక తీరింది కాదు. ఈ మంచమమ్మిసి మరోటికొను అన్జెప్పినాను.

ఓ నె(రిమొగమా మంచంలేటుంది మదుమల్లుంది కాని, నానేటి నీకు నోటుసెయ్యనేదు. ఒవ్వులుకన్న మనం సరదాగా బతకతన్నాం. అయితేటి మరొకటెం తెద్దామనుకుంటన్నాను. అదీ నన్నొప్పకుంటేనే. నా నేటన్నేదు. ఒవులయితేటి నాకునోటుసెయ్యకుంట నా యార్లకయితేటి నాకైతేటి నాడబలకాటమంచంమీన్నాకు నమ్మకముంది. అట్టాగే తే మావా! అన్జెప్పి నానోలింపిం చిందాడికి సెప్పేసినాను దాసకుంట.

ఓకోరం రోజుల్నోగ సిక్కనాటి బొట్టెన్దెచ్చిసినా డొప్పల్లరస! గుమ్మటంనాగుంది గుంట. ఒలె సిమ్మా! నీ మాట కాయంసేపీసినాను. ఈ గుంట పేరు పైడితల్లి. ఈ రోజుకాల్లోంచి నీకదేర్లు. మనింట్లుంటది. నా నేట న్నేదు. ఆడమడిసినికదా కొంచంబాదనిపించింది. కాన్నా నొప్పకున్న యిసయమే కదా అనూరుకున్నాను.

మనసు కట్టుక్కొని బిడ్డలకోసం ఆ లిద్దరికా డబలకాట మంచమిచ్చేసినాను. నానినతలొరండాల తొంగున్నాను. పది పదే(నోజులయినాక్కాడ నాతో ఆ గుంట మాటాడ్నేదు. అప్పలకొండ అదే మీ బావ అన్నేపారాలు మానేసి రెయ్యి పొగులు దాంతో ఆ మంచంమీద కులికీ ఓడు. నానొండిపెట్టడం, అలు నాకాడె తందనాలాడ్డం నామ్నాడ్నేకపోనాను. నానుమా(తమాడకూతుర్ని కాదేటి? అప్పుడ్నేజేసినతప్పేటో నాకర్దమయింది.

సినిమాలూ, సికార్లు కొట్టోనాడొత్తె దైరెట్టుగడిగేసి నాను.

మావా! నీసద్దతేట్నాకు నచ్చనేదు. బిడ్డలకోసం మరొకతెందెచ్చుకుంటావంటె 'ఊ' అన్నాను. నన్నొ డకుంట, నాతోటి మాటాడకుంట నాలాంటి ఏ ఆడది ఊరుకోనేదు. నా నెవుడుతోనైనిలా తిరుగుతె మవ్వూరు కుంటానేటన్నిలదీసి అడిగేసినాను.

అత్తెరి నీ మాటమీదే దాందెచ్చినాను. తిరిగనుమంటి మాట్లాడమాకు. నీ కట్టమయితే డబలకాట మంచం మీద మవ్వూ తొంగో మాకాలకాడ. పైడితల్లి మా(తం నాపక్కలొత్తొంగుంతాది. జడిజీ తీరుపిచ్చేసినట్టిచ్చేసినాడు.

సూసినావా సిన్నలుసిత్తే మొగుడెలామారిపోతాడో లప్పలరసా! అయితేటి సెయ్యిగల్ను, సిగ్గునేకాదు సెప్పి నట్టే సేసీదాన్ని. ఆడేపారం మానేసినాడు. నాను తెచ్చిం దాట్లాడి ఖర్చులుకూ్కడిచ్చిదాన్ని. ఆ గుంటకి ముస్తాబు సేసి ఆడి పక్కలొత్తొంగెట్టి నానెంత బాదపడేదాన్నో, ఆ సిమ్మా(దప్పన్నకే తెలియాల. ఓ సమ్మత్సరం అల్లిగడి సీసినాను. ఏటీ తోచనేదు. ఒవులు నన్ను పట్టించకొనే ఓల్లేరు. ఓనాడిలిద్దర్లేనపుడు పక్కిదులున్న యిస్పయి గారికీయిసయమంత సెప్పేసినాను. ఎంతకావాలంటం తిత్తాన్నాను. మా యిద్దరొనకటి సెయ్యమన్నాను.

## ఆరుతూన్న దీపం

ఇంకి పోతూన్న నూనెను
ఆశగా కావలించుకుంటోంది
కాలుతూన్న వత్తి!
రాదా ఏదో అతీత శక్తి,
కాపాడదా తన నిస్వార్ధ సేవా నిరతి
అని—
మినుకు మినుకు లాడుతూ
ఎదురు చూస్తోంది దీపం
నువ్వెలిగినా, మానినా నాకేంలోపం?
నువ్వెలిగిపరిచావుగానాచుట్టూ అంధకారం!
వెలుగుతూన్న దీపం తనలోదై ఉన్నందుకు
గర్వించే (పమిదే, ఈనాడు—
అంటూంటే కసిగా—
అవాక్కయింది దీపం
ఆరిపోయింది దీపం.

—స్వరాజ్యం రామకృష్ణ

యుప్పయిగోరు బుర్ర తటాయించివాడు. మా మంచి పెబువు. పికాడ పెచ్చితం పీజెంతుందన్నాడు.

రెండొందల్దిపి బల్లమీదెట్టాము. ఏడ్డుగారు, కానిస్టేబు ల్లరపయ్య అంతకుముంగలే అక్కడుండే ఉన్నారు. యుప్పయిగోరు ఏడ్డుగోరికేపి జూపేరు. ఏడ్డు వరపయ్య కేపి జూపివాడు.

కర్చులన్నిటికీ రెండు పంచుల్దిమకురమ్మాన్నాడు వర్పయ్య.

'అంటేటన్నాను.

'రెండు పంచులంటె రెండేల'న్నాడు ఏడ్డు.

ఒకోరంలో గుంటవి పంపించేడవే కాక, అప్పలకొండ విమ్న పరిమివెంటుగున్నట్టు పేత్రా వెపులికీ రగవ్యం పెప్పమాకన్నాడప్పలరపా యుప్పయి. పోలిపోడు తలుమ కుంటేటిపెయ్యవేడు. పంతకెల్లి, పావుకారుదగ్గర నోటి మాటమీదున్న పొమ్ము మరపట్నాడిచ్చేపి దండా లెట్టాము.

'వాను మూపుకుంటావెల్ల'న్నాడెప్పయ్య. మూర్డో జులయివాకొక దొంగతవం కేపులిరికించి ఆ గుంట వెప్పయుగోరు పాయూవ తీపికెల్లిపోవారు. అప్పలకొండెత్త డబ్బైవ కరుపెడతావన్నాడు కావి యుప్పయిగోరు మీ బావ పాతపేయితులవడంఒల్లొప్పించిపివాడు. వావో దొంగేడుపేడిపీపివాను మీ బావ దగ్గిట. అప్పటికూరు కావి రేతిరికి వాను కూడుతింటుంటే మీ బావే ముందల పలకరించివాడు.


'ఒలె పిమ్మా! జరిగిపోయింది మరిపిపో! ఉప్పుడు మవం బారీ బరతలం. తప్పు మవిద్దరిమీ పేపీవాము. మవకి పిల్లొద్దు, పీపొద్దు. వాపీయుదవేపొరలన్నీ మావె త్తాను. ఏ కూర్లేపొరం మవ్వు మూపుకో. ఆ మాటే మాటమకోవి రేతిరి కేపి ఆ డబలకాట మంచంమీదికి పేరిపోవాము. యుప్పయిగోర్ని బగవంతుడవాల్లాపొలిట. పంవత్సరం కాల్లించి ఆడికాడ తొంగోవేదెమో ఒల్లు మరిపి విద్దరోయాము. పెందిల్లెగిపేపరికి బారెడు పొద్దెక్కి పోవాది.

'మీ బావ మరోపొల్లన్నుదగ్గిరికి తీపికొని, ఒలె పిమ్మా! డబలకాట మంచంమంటేద్దరాడోళ్లవి దానిమీదవ బగించడానికవి ఏడ్డు పన్నాపప్పడవీఓడుకావి, యుద్ద రాడోళ్ల పుకమిచ్చిన్నీపంగతి వా కెరిగ్గావాడికేటి తెలుద్దీ!' యింకపెప్పవేవవి పిగ్గుతో ముఖం విండుగా పైట వెంగుతో కప్పకుంది పిమ్మాచలం.

'అంచేతప్పల్లరపా యిటేను' మళ్లీ పెప్పింది పిమ్మాచలం. ఆడు కొట్టినా, తిట్టినా, పివరికి పంపేపినా, డబలకాట మంచంమీవాడిచ్చిన పుకం గురుతొచ్చి మరి వావేటన్నేను. అగ్గిదగ్గి వెన్నలా కరిగిపోతాను. ఎండల మంచువాగైపోతాను. అన్న పిమ్మాచలం ముఖంలో కాంతిన్జూపి అప్పల్లర విండుగాప విట్టూ. .ంది. తన కథ ముగించిన పిమ్మాచలం అప్పల్లరపకి విశ్వరూపం చూపించి ముగించిన శ్రీకృష్ణుడిలాక్కనిపించింది.

కావాపక్క వాయుడు బడ్డీమీద్దొండకాయలెంచుతున్న పైకాలజీ లెక్చరర్ శరభలింగానికి పింహాచలం ఆడిన చివరిమాటలు పిగ్మండ్ ఫ్రాయిడ్, కారల్ జంగ్ ప్రతిపాదించిన మనోవిశ్లేషణా పూత్రాల్లో దేంతో పరి పెట్టుకోవాలో తేల్చుకోలేక బుర్ర గోక్కున్నాడు.

(పమాప్తం)





# జీవితం చాలా అపురూపమైనది జీవించండి దర్జాగా



బ్రిల్ క్రీమ్, మీ వ్యక్తిత్వానికి కొత్త అందం తెచ్చేందుకు ప్రత్యేకంగా తయారు చేయబడింది. జిడ్డుగా ఉండని ఈ క్రీమ్, మీ జుట్టుకి కొత్త రూపు సమకూర్చి రోజంతా పొందికగా ఉండేలా చేస్తుంది.




బ్రిల్ క్రీమ్ హెయిర్ డ్రెసింగ్ మీ జీవనశైలికి వన్నె తెస్తుంది.

OBM/9998 Tel